## సర్టిఫికెట్ ఇన్ కమ్యూనికేషన్ & ఐ టి స్కిల్స్ (CCITSK)

BPO వంటి పొరుగుసేవల సంస్థలలో పనిచేసే సిబ్బందికి అవసరమైన లాంగ్వేజ్ స్కిల్స్ పెంపుదల లక్ష్యంగా ఈ సర్టిఫికెట్ కోర్సు రూపొందించబడింది. ఇందులో లాంగ్వేజ్ సంబంధించి ముఖ్యంగా వినటం, చదవటం, రాయటం, మాటలాడటం తో పాటు గ్రామర్, ఉచ్చారణ పదజాలం మొదలైన అంశాలు దృష్టిలో ఉంచుకోబడ్డాయి. స్పష్టమైన భావ వ్యక్తీకరణ కోసం ఎలాటి శ్రద్ధ వహించాలి? అనే విషయాలు చక్కగా వివరించబడ్డాయి.

ఇక I.T. Skills అంటే కంప్యూటర్ వినియోగంలో నైపుణ్యాలను పెంపొందించటానికి అవసరమైన ప్రాధమిక పరిజ్ఞానాన్ని వృద్ధి చేయటానికి కింది అంశాలు వివరించబడ్డాయి.

MS-WORD MS-POWER POINT MS-EXCELL, MS-ACCESS etc.

ఈ సర్టిఫికెట్ కోర్సులో 8 క్రెడిట్ల విలువ గల రెండు కోర్సులు ఉంటాయి.

| Course Code | Title of the Course | Credits |
|---|---|---|
| BPO-16 | English Communication | 8 |
| BPO-17 | IT Skills | 8 |

ప్రవేశార్హత : 10+2 లో ఆంగ్ల ఒక సబ్జెక్ట్‌గా చదివి ఉండటం. కోర్సు కనీస కాల వ్యవధి ఆరు నెలలు కాగా గరిష్ఠ కాలవ్యవధి రెండు సంవత్సరాలు ఫీజు రూజు రూ. 4500/- కాగా బోధనా మాధ్యమం : ఇంగ్లీష్

## హెచ్.ఐ.వి. ఎయిడ్స్ - కుటుంబ విద్య (CAFE/DAFE)

ప్రపంచ వ్యాప్తంగా యువతను నిర్వీర్యం చేస్తున్న అనేక వ్యాధులలో ఎయిడ్స్ ఒకటి. ఎయిడ్స్ బాధితులు అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ లోనే అధికంగా ఉన్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. శారీరక అవసరమైన సెక్స్ పట్ల సరయిన అవగాహన లేని యువత పెడదారి పట్టి కొనితెచ్చుకొంటున్న మహమ్మారి ఎయిడ్స్. APSACS, NACO వంటి రాష్ట్రీయ జాతీయ సంస్థలు నిర్విరామంగా కృషి చేస్తున్నా ఇంకా అదుపులోనికి రాని వ్యాధి ఎయిడ్స్.
ప్రభుత్వేతర సంస్థలు (NGO) మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలు రాష్ట్రంలో ఎయిడ్స్ నిర్మూలనకు చేస్తున్న కృషికి బాసటగా నిలవాలని తలచి ఇగ్నో CAFE/DATE ప్రోగ్రాంలను రూపొందించింది. ఈ ప్రోగ్రాంలు హెచ్.ఐ.వి. ఎయిడ్స్ కి సంబంధించిన మౌలిక సమాచారం అందిస్తాయి. కుటుంబ విద్య, మద్యపానం, మాదక ద్రవ్య వినియోగం, అనే అంశాల పట్ల అవగాహన కలిగిస్తాయి. అయా విషయాలకు సంబంధించిన సమాచారాన్ని తెలియజేసి ప్రవర్తనాపరమైన మార్పు కలిగించటానికి ఉపయోగపడతాయి. ఎన్. జీ, ఓలో పనిచేసేవారికి, హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నివారణ కార్యకర్తలకూ, ఉపాధ్యాయులకు, పారామెడికల్ సిబ్బదికి ఈ ప్రోగ్రాంలు ఉపయుక్తంగా ఉంటాయి.

| CAFÉ: Course Details: Compulsory Courses: | | |
|---|---|---|
| Course Code | Title of the Course | Credits |
| BFE-101 | Basics of HIV / AIDS | 4 |
| BFE-102 | Basics of Family Education | 4 |
| Elective Courses: (Choose any two of the following four courses) | | |
| BFEE-101 | Elective on HIV / AIDS | 4 |
| BFEE-102 | Elective on Family Education | 4 |
| BFEE-103 | Alcohol, Drugs & HIV | 4 |
| BFEE-104 | Communication and Counselling in HIV | 4 |
| Total | | 16 |
| DAFÉ: Course Details: | | |
| Course Code | Title of the Course | Credits |
| BFE-101 | Basics of HIV / AIDS | 4 |
| BFEE-101 | Elective on HIV / AIDS | 4 |
| BFE-102 | Basics of Family Education | 4 |
| BFEE-102 | Elective on Family Education | 4 |
| BFEE-103 | Alcohol, Drugs & HIV | 4 |
| BFEE-104 | Communication and Counselling in HIV | 4 |
| BFEP-101 | Project Work | 8 |
| | Total | 32 |

***DAFE*** **:** ప్రవేశార్హత 10+2 లేదా తత్సమాన కోర్సులో ఉత్తీర్ణులై ఉండాలి. లేదా ఇగ్నో నుండి BPP పాస్ అయి ఉండాలి. లేదా మెట్రిక్యులేషన్ తరువాత రాష్ట్ర కేంద్ర ప్రభ్యుత్వాలు గుర్తింపు ఉన్న ఉన్నత విద్య అభ్యసించి ఉండాలి. ఈ ప్రోగ్రాం పూర్తి చేయటానికి కనిష్ఠ కాల పరిమితి ఒక సంవత్సరం కాగా గరిష్ఠ కాలపరిమితి నాలుగు సంవత్సరాలు. పీజు రూ. 3000/-. మాధ్యమం : ఇంగ్లీష్ లేదా హిందీ.

***CAFE*** **:** ప్రవేశార్హత 10+2 లేదా తత్సమాన కోర్సులో ఉత్తీర్ణులై ఉండాలి. లేదా ఇగ్నో నుండి BPP పాస్ అయి ఉండాలి. లేదా మెట్రిక్యులేషన్ తరువాత రాష్ట్ర కేంద్ర ప్రభ్యుత్వాలు గుర్తింపు ఉన్న ఉన్నత విద్య అభ్యసించి ఉండాలి. ఈ ప్రోగ్రాం పూర్తి చేయటానికి కనిష్ఠ కాల పరిమితి ఆరు నెలలు కాగా గరిష్ఠ కాలపరిమితి రెండు సంవత్సరాలు. పీజు రూ. 1500/-. మాధ్యమం : ఇంగ్లీష్ లేదా హిందీ.

ignou
THE PEOPLE'S UNIVERSITY

# INDIRA GANDHI NATIONAL OPEN UNIVERSITY

### REGIONAL CENTRE : VIJAYAWADA
### (A Central University, Ministry of HRD, Govt. of India)

## INFORMATION BROCHURE

**The University**
The Indira Gandhi National Open University (IGNOU), was established by an Act of Parliament in 1985. As per the mandate of the University, it strives to:

- provide access to Higher Education to all segments of the society;
- offer high quality, innovative and need based programmes at different levels;
- empower various disadvantaged groups by offering relevant programmes in all parts of the country at affordable cost.

**Recognition**
IGNOU is a Central University created by an Act of Parliament and all Certificates, Diplomas and Degrees awarded by the University are at par with all such degrees issued by other Universities under the Association of Indian Universities (AIU).

**Regional Centre, Vijayawada**
Indira Gandhi National Open University established a Regional Centre at Vijayawada, an economically, culturally and politically vibrant city in Krishna District, Andhra Pradesh. IGNOU Regional Centre, Vijayawada is carved out of Regional Centre, Hyderabad and it became operational Since July 2008. The Regional Centre, Vijayawada comprises 5 districts viz, Krishna, Guntur, Prakasam, Nellore of Coastal Andhra and Khammam district of Telangana Region.

**Sub – Regional Centre, Tirupati**
IGNOU has also established a Sub-Regional Centre (SRC) at Tirupati which is operational from July 2013 session. Regional Centre, Vijayawada is the Mentor Regional Centre for Sub-Regional Centre, Tirupati. SRC has the jurisdiction of four districts viz., Chittoor, Kadapa, Anantapur and Kurnool.

**List of Learner Support Centres in Vijayawada Region and Sub Regional Centre, Tirupati**

| Sl. | Co. No. | Study Centre Address | Contact Details |
|---|---|---|---|
| 1 | 0102 | V.R. College, Nellore- 524 001 | 0861-2301316, 2322226 |
| 2 | 0103 | KBN College, Kothapeta, Vijayawada-520 001. | 0866-2566015 |
| 3 | 0104 | TJPS College, Ring Road, Guntur-522 006 | 0863-2244955 |
| 4 | 0148 | Kavitha Memorial Degree College, Khammam - 507 002. | 08742-223799, 253949 |
| Sub Regional Centre, Tirupati LSCs | | | |
| 5 | 0159 | Sri Padmavathi Mahila Vishwavidyalayam, Tirupati-517 502. | 0877-2284593 |
| 6 | 0106 | Sri Sai Baba National (SSBN) Degree College, Opp: ZP Office, Govt. Hospital Road, Anantapur - 575 001. | 94404 26895<br>08554 - 235970, 241141 |
| 7 | 0108 | Osmania College, Kurnool - 518 001. | 08518 - 243834, 240005 |

## సర్టిఫికెట్ ఇన్ ఫంక్షనల్ ఇంగ్లీష్ (CFE)

ఈ కోర్సు అభ్యర్థులలో ఆంగ్ల భాషా నైపుణ్యాల్ని పెంపొందించటానికి ఉద్దేశించబడింది. భాషాభ్యసనంలో ప్రధాన నైపుణ్యాలైన వినటం, మాట్లాడటం రాయటం, చదవడం అనే వాటిని ఎలా అభ్యసించాలో నేర్పడం ఈ కోర్సు ముఖ్య ఉద్దేశ్యం. దీనితోపాటు 'స్టడీ స్కిల్స్' అంటే ఒక పుస్తకాన్ని ఎలా చదవాలి? సంభాషణ, వ్యాకరణం, అనేవి నేర్పటం ద్వారా సామాజిక, విద్యా రంగాలలో విద్యార్థులు ఆంగ్ల భాషని వినియోగించగలిగేటట్లు చేయటం, మరియు వీటి అన్నిటితోపాటు విద్యార్థికి కోర్సు పూర్తి అయ్యేలోపు కొన్ని వృత్తి పరమైన నైపుణ్యాలను అలవరచుకొనేట్లు చేయటం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. ఈ కోర్సు పూర్తి చేయటం ద్వారా విద్యార్థులలో ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. అందువల్ల వారు వారి దైనందిన వ్యవహారాల్లో ఆంగ్ల బాషా వినియోగం నిస్సంకోచంగా చేయగలగుతారు.

ఈ ప్రోగ్రాంలో ఉన్న మూడు కోర్సులు నిత్యవ్యవహారం, విద్యారంగం, ఉద్యోగారంగం లలో ఆంగ్ల భాషా ఉపయోగాన్ని గురించి తెలియజేస్తాయి.

| Course Code | Title of the Course | Credits |
|---|---|---|
| BEG-4 | English in Daily Life | 4 |
| BEG-5 | English in Education | 4 |
| BEG-6 | Joining the Work Force | 4 |
| | Total Credits | 12 |

ఈ నాడు BA, B.Com, B.Tech. వంటి విద్యార్హతలు ఎన్ని పొందినా భాషా నైపుణ్యాలు కొరవడటం వల్ల ఎందరో అభ్యర్థులు మౌఖిక పరీక్షలో తెలిసిన విషయాల్ని కూడా సరిగా వ్యక్తికరించలేక ఉపాధి అవకాశాలు పోగొట్టు కొంటున్నారనేది అందరికీ తెలిసిన విషయం. కనుక ఆకోణంలో ఆలోచించి విద్యార్థి లోకానికి మేలు చేయాలన్న సంకల్పంతో రూపొందించినదే ఈ కోర్సు.కనుక ఏ విద్యార్హతలున్నవారయినా ఆంగ్ల బాష పై పట్టు సాధించాలని అనుకొనే వారందరూ ఈ కోర్సులో చేరవచ్చు.

ప్రవేశార్హత : 10+2 లేదా తత్సమాన కోర్సులో ఉత్తీర్ణులై ఉండాలి. ఈ ప్రోగ్రాం పూర్తి చేయటానికి కనిష్ఠ కాలపరిమితి ఆరు నెలలు కాగా కరిష్ఠ కాలపరిమితి రెండు సంవత్సరాలు ఫీజు రూ. 2500/- బోధనా మాధ్యమం : ఇంగ్లీష్

## ద్వితీయ భాషగా ఆంగ్ల భాషా బోధనలో సర్టిఫికెట్ ప్రోగ్రాం (CTE)

ఈ ప్రోగ్రాం ఆంగ్ల భాషలో భావప్రకటన నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉద్దేసించబడింది. అంతే గాక ద్వితీయ భాషగా ఆంగ్ల భాష బోధించే సమయంలో ఉపాధ్యాయులు ఎలాంటి జాగ్రత్తలు వహించాలి? విద్యార్థులను ఎలా అర్థం చేసుకోవాలి? అసలు విద్యార్థుల జ్ఞానార్జన ప్రక్రియ (Learning process) ఏ విధంగా జరుగుతుంది? ఆంగ్ల బాష ప్రకృతి ఎలాంటిది? అందులో వాక్య నిర్మాణ పద్ధతులు ఎలా ఉంటాయి? మొదలైన అనేక అంశాలను ఈ ప్రోగ్రాంలో వివరంగా చెప్పడం జరిగింది.

భాషాభ్యసనంలో ప్రధాన నైపుణ్యాలైన వినటం, మాట్లాడటం, రాయటం, చదవటం, అనే వాటిని విద్యార్థుల హృదయాలకు హత్తుకొనేలా సృజనాత్మక విధానంలో చేర్పదలచిన ఉపాధ్యాయులంతా ఈ ప్రోగ్రాం తప్పక చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది.

ఈ ప్రోగ్రాంలో మూడు తప్పనిసరిగా కోర్సులు ఒక ఆప్షనల్ కోర్సు ఉంటాయి.

| Course Code | Title of the Course | Credits |
|---|---|---|
| CTE-1 | The Language Learner | 4 |
| CTE-2 | The Structure of English | 4 |
| CTE-3 | Teaching Strategies | 4 |
| **Optional Courses (Select any one)** | | |
| Course Code | Title of the Course | Credits |
| CTE-4 | Teaching English-Elementary School | 4 |
| CTE-5 | Teaching English-Secondary School | 4 |
| | Total Credits | 20 |

ప్రవేశార్హత : డిగ్రీ లేదా మూడు సంవత్సరాల, BELED, లేదా రెండు సంవత్సరాల, PTT/ETT, లేదా రెండు సంవత్సరాల బోధనానుభావంతో 10+2 పాస్ అయిన వారు ప్రవేశం పొందవచ్చు. ఈ ప్రోగ్రాం పూర్తి చేయటానికి కనిష్ఠ కాలపరిమితి ఆరు నెలలు కాగా గరిష్ఠ కాలపరిమితి రెండు సంవత్సరాలు. ఫీజు రూ. 2000/- మాధ్యమం : ఇంగ్లీష్

## సర్టిఫికెట్ ఇన్ బిజినెస్ స్కిల్స్ (CBS)

ఈ కోర్సును ఇగ్నో-రాజీవ్ గాంధీ ఫౌండేషన్ సి.ఓ.ఎల్. కెనడా సంయుక్తంగా రూపొందించాయి. ఈ కోర్సు ముఖ్య ఉద్దేశ్యం ఏమంటే ఇతర సేవా సంస్థల ద్వారా యువత, వీధి బాలురు, నిరుద్యోగులు పట్టణ గ్రామీణ ప్రాంతాలలోని దళిత, మరియు అణగారిన వర్గాల ప్రజలు, ముఖ్యంగా మహిళలు-వారిలో వ్యాపార నైపుణ్యాలు పెంపొందిచాలనే ఉద్దేశ్యంతో ఈ కోర్సు రూపొందించబడింది. తద్వారా వారికి జీవనాధారాన్ని కల్పించగల స్వయం ఉపాధి మార్గాల్ని చూపించటం ఈ కోర్సు ముఖ్య లక్ష్యం. ఈ ప్రోగ్రాం లో మొత్తం 18 క్రెడిట్ల విలువ గల నాలుగు కోర్సులు ఉంటాయి.

| Course Code | Title of the Course | Credits |
|---|---|---|
| ECO1 | Business Organization | 4 |
| PCO1 | Preparatory Course in Commerce | 4 |
| BCOA1 | Business Communication & Entrepreneurship | 4 |
| CITL1 | Laboratory Course | 6 |
| | **Total Credits** | 18 |

స్వయం ఉపాధి మార్గంలో పయనించదలచిన వారందరూ తప్పక చేయవలసిన కోర్సు ఇది. దీనివల్ల వ్యాపారం, ఆంగ్ల భాషకు సంబంధించిన ప్రాధమిక అంశాలు, ఆయా వ్యక్తులు / సంస్థలతో వ్యవహరించవలసిన విధానం, మాట నేర్పు, ఉత్తర ప్రత్యుత్తరాలు జరపటానికవసరమైన కంప్యూటర్ పరిజ్ఞానం మొదలయిన ఎన్నో అంశాలు ఈ కోర్సు ద్వారా విద్యార్థికి పరిచయం చేయబడతాయి.

ప్రవేశార్హత : 10+2 లేదా తత్సమాన కోర్సులో ఉత్తీర్ణులై ఉంటాలి. ఈ ప్రోగ్రాం పూర్తి చేయటానికి కనిష్ఠ కాలపరిమితి ఆరు నెలలు కాగా గరిష్ఠ కాల పరిమితి రెండు సంవత్సరాలు. ఫీజు రూ. 2500/- బోధనా మాధ్యమం : ఇంగ్లీష్